హుషారుగా ఈల వేసుకుంటూ నడుస్తున్నాడు డాక్టర్ నరేష్. 'డర్టీ సెంటిమెంట్స్' ఇంకో వారంలో తనీ దేశం వదిలిపెట్టి 'స్టేట్స్' వెళ్లిపోతాడు. 'తన' దేశానికి తాను వెళ్లిపోతాడు' - తనకు తాను సర్దిచెప్పుకుంటున్నాడు. కాని ఏదో మూల తాతయ్య, బామ్మల దీనమైన ముఖాలు అతనికి గుర్తుకొస్తున్నాయి. వారి మాటలు అతడి చెవిలో వినిపిస్తున్నాయి.



# బొడ్డు తాడు

రెంటాల నాగేశ్వరరావు

"మీ నాన్న చిన్నతనంలోనే అమెరికా వెళ్లి స్థిరపడ్డాడు. కనీసం నువ్వయినా మా కళ్లముందు ఉండరా!" అని నెలరోజులనుండీ చెవిలో జోరీగలా పోరుతున్నారు. 'మాతృభూమి' అంటూ ఏవేవో చెబుతున్నారు. తన తండ్రి కిది మాతృభూమి కావచ్చు. కాని తను పుట్టింది, పెరిగింది అమెరికాలో. తన 'ఫాదర్‌లాండ్' అమెరికానే. కేవలం మెడిసిన్ చదవటం కోసం ఇక్కడి కొచ్చాడు. చదువయిపోయింది. ఇక తన దేశానికి తను వెళ్లిపోతున్నాడు. ఇక ముసలోళ్ల గో లేమిటో అర్థం కాదు. డర్టీ సెంటిమెంట్స్! 'కన్‌ఫర్మ్' అయిన 'ఏర్ టికెట్' చూశాక తనలో ఏదో కొత్త ఉత్సాహం వచ్చింది. కాని తాతయ్య చూసే చూపులోని ఆవేదన, బామ్మ కళ్లలోని కన్నీరు తన నేదో తెలియని మనస్తాపానికి గురిచేస్తున్నాయి. తను త్వరగా వెళ్లిపోవాలి. లేకుంటే ఈ 'సెంటిమెంట్స్' ఉచ్చులో తనూ చిక్కుకుపోగలడు! బలవంతాన మనసులోంచి తాతయ్య బొమ్మను చెరిపేసి, హుషారు తెచ్చుకుని నడుస్తున్నాడు నరేష్.

"బాబూ! ఒక రూపాయి దానం చెయ్, బాబూ! నా మొగుడ్ని సూడాలి!"

"ఛ! అదేంటే నీ మొగుడు సచ్చి పదిరోజులాయె. ఇంకా మొగుడ్ని సూసే దేటి?"

అలవోకగా అటు చూశాడు నరేష్. చిన్న చర్మం సంచీలో అస్థిపంజరం కుక్కినట్లుగా ఉం దో పడతి - పేవ్‌మెంట్ మీద కూర్చుని అడుక్కుంటూ. జీవం లేని కళ్లు, ఎండిపోయిన స్తనాలు, చిరిగిన చీర - ఆమెకు ముప్పయ్యేళ్లుంటాయేమో! లేకుంటే ఇరవైలోనే ముప్పై కొచ్చిందో! పక్క నో అరవైఏళ్ల ముసలాడు సత్తు బొచ్చెలో చిల్లర నాణాల్ని ఆడిస్తూ ఉన్నాడు. వారి రూపాలు నరేష్‌కి జాలి గొలపలేదు గాని, వారి మాటలు ఆసక్తిని రేకెత్తించి, ఒక్క క్షణం ఆగాడు.

"బాబూ! ఒక్క రూపాయి దానం చెయి, బాబూ! నా మొగుడ్ని సూడాలి." మళ్లీ అందామె నరేష్ కేసి ఆశగా చూస్తూ.

టక్కున ఆగాడు నరేష్. 'ఆ ముసలతను అన్న మాటలు తను విన్నా నని ఆమెకూ తెలును. తెలిసీ ఇంత అబద్ధ మాడుతుం దేం? అడుక్కోటాని కింక మార్గాలే లేవా?' అతడిలో కొద్దిపాటి ఆసక్తి పెరిగింది. 'ఈమె అబద్ధమాడుతోందా, లేక మొగుడి సమాధిని చూస్తుందా?'. నరేష్‌కి ఇవ్వాళ దేమీ పనిలేదు. 'సరదాగా అదేదో గమనిద్దాం' అనుకున్నాడు.

"ఒక రూపాయి ఇస్తే, నిజంగా నీ మొగుడి దగ్గరి కెళ్తావా?" అడిగాడు.

"అడు సచ్చి పదిరోజు లయింది, బాబూ!" గబుక్కున అన్నాడు ముసలతను.

అతడి కేసి గుర్రుగా సూసిం దామె. "సత్తెం, బాబూ! నీ మీ దొట్టు! నిఝంగా నా మొగుడి' దగ్గరి కెళ్తాను" తల మీద చేయుంచి అందామె.

అప్పుడామె పమిట తొలిగింది. మెడలో పసుపు తాడు లేదు. నుదుట బొట్టూ లేదు. తనలో తానే నవ్వుకుని, హిప్ పాకెట్‌లోంచి పర్స్ తీసి, దానిలో ఉన్న నోట్ల బొత్తిలోంచి అతి కష్టం మీద ఒక రూపాయి నోటు తీసి ఆమె వళ్లెంలో వేశాడు.

గబగబా వళ్లెం క్రిందనుంచి, రెండు చేతులతో నమస్కరించి, వెంటనే వళ్లెంలోని చిల్లర, రూపాయి నోటు పమిట చెంగున కట్టుకుని, కింద పరచిన గుడ్డను గబగబా మడిచి, వెనుక ఉన్న మాసిపోయిన జోలెలో దానిని దోపి, పైన సత్తు వళ్లెం ఉంచి, "వీటిని కాస్త చూస్తా ఉండు, తాతా!" అని ముసలాడితో చెప్పి, లేచి బలంగా ఊపిరి తీసుకుని నరేష్ కేసి ఒక్కసారి కూడా చూడకుండా గబగబా పరుగులాంటి అడుగులు వేసింది - "ఆగవే!" అని ఆ ముసలాడు అరుస్తున్నా వినిపించుకోకుండా.

ఒక్క క్షణం ఆలోచించి, తనూ ఆమె వెళ్తున్న వైపే అడుగులు వేశాడు నరేష్.

దాదాపు పరుగెత్తుతున్నట్లుగా నడుస్తోం దామె. ఆయాసంతో, కొన్ని రోజులుగా తిండి లేకపోవడంతో వచ్చిన నీరసంతో - రొప్పుతూ. మధ్య మధ్య ఆగి పమిట కొంగుతో ముఖాని కంటిన చెమటను తుడుచుకుంటూ వడివడిగా నడుస్తోంది.

నరేష్ అనుసరిస్తున్నాడు సరదాగా.

ఆమె సరాసరి తను చదివిన కాలేజీ కేసే వెళ్తోంది. ఆశ్చర్యపోయాడు.

'అక్కడ ఆమె కేం పని?'

అప్పు డక్కడ 'మెడికల్ ఎగ్జిబిషన్' జరుగుతోంది. తిరునాళ్లలా జనం ఉన్నారు ఆ మెడికల్ కాలేజీ ముందుకు సరాసరి వెళ్లి టికెట్ తీసుకుం దామె - నరేష్ ఇచ్చిన డబ్బులతో. ఆశ్చర్యపోయాడు నరేష్. లోపల కెళ్లిం దామె.

'ఒక అడుక్కుతినే మనిషి మెడికల్ ఎగ్జిబిషన్ కి రావటమా? భారతదేశం అంతగా ఎదిగిపోయిందా, లేక తను పొరబడుతున్నాడా' - నరేష్‌లో ఇంకా ఆసక్తి పెరిగిపోయింది. అనుసరించాడు నరేష్. అతడికి టిక్కెట్ కొనాల్సిన అవసరం లేదు. ఎందుకంటే టిక్కెట్లమ్మే వాళ్లూ, గేటు దగ్గర ఉన్నవాళ్లూ అంతా అతడి జూనియర్సే! ఒక 'అమెరికన్'గా అత డందరికీ పరిచితుడే! వారు విష్ చేస్తూంటే, హుందాగా పలకరిస్తూ ముందుకు సాగాడు.

ఆమె ఎక్కడా ఆగటంలేదు. ఆసక్తిగా ఎగ్జిబిట్స్‌ని చూస్తున్నవారిని దాటుకుంటూ, క్యూ పక్కగా వడివడిగా నడుస్తోంది. మధ్యలో కనిపించిన ప్రొఫెసర్స్‌కి విష్ చేస్తూ, జూనియర్స్‌ని చిరునవ్వుతో పలకరిస్తూ ఒక పత్తేదారులా ఆమెను అనుసరిస్తూనే ఉన్నాడు నరేష్.

ఆమె 'ఎనాటమీ వింగ్'కి వచ్చింది. బతికి ఉన్న కుక్కను నిలువుగా చీల్చి, లోపల ఆడుతున్న గుండెను చూపిస్తున్నా రో చోట. అది అందర్నీ ఆకర్షించినా ఆమె మాత్రం అక్కడ ఆగలేదు. గబగబా అందర్నీ దాటుకుంటూ వెళ్తోంది. ఒక చోట ఠక్కున ఆగిం దామె. నరేష్ ఆగాడు కొంచెం ఎడంగా.

అక్కడ 'డిస్‌ప్లే' చేస్తూ రెండు శవా లున్నాయి. ఒకటి పురుషుడిది. మరొకటి స్త్రీది. మెడ నుండి బొడ్డు వరకు చీల్చి, చర్మాన్ని పక్కన ఉండేటట్లుగా 'పిన్' చేసి లోపలి అవయవాలన్నీ స్పష్టంగా కనపడేలా డిస్‌ప్లే చేయబడి ఉన్నాయి.

ఫార్మలిన్ వాసనతో ముక్కులు పగిలిపోతున్నాయా గదిలో. అక్కడ కొచ్చిన కొందరు ప్రేక్షకులు



## "నన్ను ఆర్టిస్టుని చేసిన త్రిమూర్తులు"

వర్తమాన కథానాయకుడు శ్రీకాంత్ తన 27వ జన్మదిన వేడుక హైదరాబాద్ స్రవంతి విహార్‌లో జరిపాడు. తను ఈ రోజున ఈ స్థితికి ఎదగడానికి ముగ్గురు ప్రముఖులిచ్చిన ప్రోత్సాహం కారణమయిందన్నాడు. మధు ఫిలింస్‌లో తర్ఫీదు పొందిన తనకు తొలిసారి నటించే అవకాశమిచ్చిన వారు 'మయూరి ఫిలింస్' వారు.

'మధురానగరిలో' నా తొలి చిత్రం. 'సీతారత్నం గారి అబ్బాయి' చిత్రంలో విలన్‌గా నటించే అవకాశం ఇ.వి.వి.సత్యనారాయణ గారి వలన లభించింది.

ఇప్పుడు నన్ను హీరోను చేసి 'దొంగ రాస్కెల్' చిత్రం తీస్తున్నది దర్శకుడు భరద్వాజ్. ఈ ముగ్గురికీ నే నెప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో యాంటీ హీరోగా నటిస్తున్నాను ప్రస్తుతం. అదిగాక మిగిలినవన్నీ 'హీరో' పాత్రలే. భరత్ దర్శకత్వంలో 'వీరుడు' హీరోగా నాకు మరో మలుపు తేగల చిత్రం కాగలుగుతుంది. నేను హీరోగా నటిస్తున్న 'దొంగ రాస్కెల్' చిత్రం భరద్వాజ గారి దర్శకత్వంలో ముందు విడుద లవుతుంది" అన్నాడు శ్రీకాంత్.

ధార్వాడ్‌లో బి.కాం. ప్యాసై, మద్రాస్ చేరిన ఈ యువకుడు 'వన్ బై టు' చిత్రంతో హీరో ఇమేజ్ తెచ్చుకో గలిగాడు. 'వారసుడు, పెళ్లాం చెబితే వినాలి [తెలుగు - కన్నడ], దొంగల్లుడు, అబ్బాయిగారు, చిన్నల్లుడు, ప్రెసిడెంట్ గారి పెళ్లాం' చిత్రాలు శ్రీకాంత్‌కు గుర్తింపు తెచ్చాయి. నటుడుగా ఒక ప్రత్యేక స్థానమిచ్చాయి. విలన్ పాత్రలోనైనా, హీరోగానైనా ప్రజ లాదరిస్తున్న నటుడు శ్రీకాంత్.

\- గౌతమ్



## రాజబాబు జ్ఞాపకాలు

కీ॥శే॥ రాజబాబు గారు దానశీలి, వేదాంతి మనిషి చిన్న మనసు వెన్న - మిన్న కూడా!

వారి, స్వంత చిత్రం "మనిషి రక్షన వద్దాడు" విడుదల సందర్భంగా విజయవాడకు వచ్చినప్పుడు, వారిని కలిసి, "మీరు ధారాళంగా డబ్బు ఖర్చు చేస్తూ, దాన ధర్మాలు చేయడంలో కీ॥శే॥ నాగయ్య గారిని మరపిస్తున్నారు..." అని ఆగాను. [నాగయ్యగారు లక్ష లార్జించి, అడిగిన వారికి లేదనకుండా దానం చేసి, చివరి రోజులలో ఆర్థిక ఇబ్బందులకు లోనై ఆదుకొనే - వారు లేక, అనేక బాధలు పడ్డారని, చెప్పాలని నా ఉద్దేశ్యం]

నా మాట పూర్తి - కాకుండానే వారందుకొని, "మహాదాత నాగయ్య గారు వదిలి వెళ్లిన మంచి పనులు, దాన ధర్మాలు నేను పూర్తి చేస్తాను. మంచి చేయడానికే గదా, దేవుడు మనల్ని పుట్టించాడు శాస్త్రిగారూ!" అని అన్నారు బాబుగారు వేదాంత ధోరణిలో.

రాజబాబుగారు నిరుపేదగా సినీ రంగానికి వెళ్లి, అందరిచేత మంచి అనిపించుకుని, అభిమానాన్ని చూరగొని, అంతులేని డబ్బు సంపాదించి, చేతిలో ఎముక లేకుండా దాన ధర్మాలు, మంచికార్యాలు చేశారు.

వీరిద్దరి జీవితాలకు దగ్గరి పోలిక లున్నాయి. చివరలో వారి స్వంత చిత్రాలు ఫెయిలవడం, ఆదాయాలు తగ్గడంతో అప్పుల బాధలు ఆర్థికపు ఇబ్బందు లెక్కువయ్యాయి.

దాంతో ఆరోగ్యం క్షీణించి, "ఎక్కడో పుడతారు ...ఎవ్వరికీ చెప్పకుండా ఎక్కడికో పోతారు" అని, ఓ సినిమాలో వారు చెప్పినట్లు భార్యా బిడ్డలు దగ్గర లేకుండా హైదరాబాద్‌లో ఓ హాస్పిటల్‌లో కన్ను మూశారు.

రాజబాబు గారి మాటల్లో వేదాంతం, చేతల్లోని సత్కార్యాలు, దాన ధర్మాలు మరువలేం కదా!

బొర్రా పాండురంగశాస్త్రి
[విజయవాడ]

ముక్కులు మూసుకుంటున్నా రా ఘాటును భరించలేక. కొందరయితే ఆ శవాల్ని చూసి, భయంతో గేటులోనే వెనుతిరుగుతున్నారు. ఆమె ఆగిం దక్కడ.

ఆ పురుష శవం వైపే చూస్తోంది కళ్లార్పకుండా.

"ఇవి కన్ను లోపలి భాగాలు. ఇది కాలేయం, ఇవి ప్రేవులు, ఇది గుండె ..." చెప్పుకుపోతున్నా డో మెడికో - గ్లవ్స్ వేసుకున్న చేతితో ఆ భాగాల్ని చూపిస్తూ.

గుండె మీద ఆమె దృష్టి ఆగింది.

ఆ గుండెను నిజంగా చూడటం ఆమె కదే మొదటిసారి. కాని ఆ గుండె చప్పుడు ఆమెకు తెలును. కాని ఇప్పు డది స్పందించటంలేదు. ఎదపైన ఎదపెట్టీ ఊసులెన్నో ఆడిన ఆ గుండె చప్పుడు ఆమెకు చిరపరిచితమే! అది ఇప్పటికీ ఆమె చెవుల్లో వినిపిస్తూనే ఉన్నాయి.

"పొట్ట ఖాళీగా ఉందే! అన్నం పెట్టు!" అనే ఆ గొంతు ఆమె కిపుడూ చెవుల్లో గింగురు మంటోంది. కానీ చీల్చబడిన ఆ పొట్ట ఖాళీగా కనిపిస్తోంది!

ఆ శవం ఆమె భర్తది.

అంగాంగం చీల్చబడి, వేలాది ప్రజలకు శరీర నిర్మాణం గురించి తెలియపరుస్తున్న ఆ శవం ఆమె భర్తది!

ఎంతో ఆశతో, కడుపు ఖాళీగా ఉన్నా భార్య ఏమైనా తిన్నదా, లేదా అని ఆమె పొట్టను తడిమే ఆ చేతులు ఏ కండ కా కండగా విడివడి ఉన్నాయి. ఎంతో కోర్కెతో అక్కున చేర్చుకునే ఆ చేతుల్లోనే తన జీవితం వెళ్లిపోతుందని అనుకుందామె. వెన్నెల లేని చీకటి రోజున ఆ పేవ్‌మెంట్‌పైనే - నలుగురూ తన చుట్టూ ఉన్నా లేరనుకుని గుసగుసగా ఆమె చెవిలో సరసమైన మాటలు చెబుతూ, అందరూ వెన్నెల రాత్రిని కోరుకుంటే, తను చీకటి రాత్రికి ఎంతగా ఆశపడతా డో వివరిస్తూ, ఎదపై ఎదగా, మనసు లొక్కటై, తనువు లొక్కటై, కాలాన్ని నిలిపివేసిన ఆ క్షణాల విలువను అతడు వివరిస్తుంటే - వింటూ, ఆ కౌగిలిలో, ఆ ఆత్మీయతలో, ఆ అనురాగంలో, ఆ సాన్నిహిత్యంలో, ఆ అనుబంధంలో పునిస్త్రీగా వెళ్లిపోదామనుకుం దామె. ఆమె కాశలు లేవు. మధ్యతరగతి స్త్రీలా ఊహాహార్మ్యాలు లేవు. మలినం చెందిన మధ్యతరగతి మనుషులా నిరాశలూ లేవు. ఆమె కోరిక గొప్ప దేం కాదు. తీరనిదీ కాదు. ఆమె మధ్యతరగతి స్త్రీ కాదు కదా! ఆమె కోరిక తీరలేదు. ఎందుకంటే -?

దృఢమైన ఆ చేతులు పుల్లల్లా ఉన్నాయి కోసివేయబడి. గుండెల చప్పుళ్లు ఇక వినిపించవు. ఆ గుసగుసలు, ఊసులు ఇక లేవు. ఆకాశ హార్మ్యాలు 'పని చేయకపోయినా తిండి లాంటి' ఊహలు ఆమెలో లేకున్నా ఈ ప్రపంచం తనదీ, తను చూస్తుండబట్టే ఇంత అందంగా, లేక అసహ్యంగా ఉంది. లేకుంటే లేదు. అనుకున్నా తన వాడు ఇక లేడు! ఆ గుండె చీల్చబడి ఉంది. దానిలో ఎన్నో అరలు. అక్కడున్నవారు ఏదో చెబుతున్నారు. కాని ఆమెకు తెలుసు - ఏ అరలో చూసినా తానే కనిపిస్తానని!!

అతడి ఊసు లామె చెవుల్లో హోరెత్తుతున్నాయి. అతడి గుండె చప్పుళ్లు సమ్మెట మోతలా వినిపిస్తునాయి. కళ్ల ముందర ఎన్నో ఊహారూపాలు కనిపిస్తున్నాయి. రంగురంగుల వలయాలు తిరిగి తిరిగి సూటిగా ఆమె కళ్లలోకే వెళ్తున్నాయి. ఆ క్షణాన ఆమె గుడ్డిది, చెవిటిది, మూగది అయితే బాగుండు ననుకుంది. కాని కాలేకపోయింది.

"మావాఁ!" వెర్రిగా కేక పెట్టిం దామె. ఒక్కసారిగా అతడిపై - ఆ శవంపై వాలిపోయింది.

అక్క డున్నవాళ్లంతా ఒక్క క్షణం బిత్తరపోయారు.

నరేష్ కూడా తత్తరపడ్డాడు.

ఆ ఫార్మలిన్ వాసన అతడికి కొత్త కాదు. శవాలు, డిస్‌ప్లే చేసిన శవాలు అతడికి కొత్త కాదు. ఏక్సిడెంట్స్‌లో వచ్చిన ఎన్నో శవాల నతడు చూశాడు. పోస్టుమార్టంలో ఏ భాగాని కా భాగం కత్తిరించడం అతడికి తెలుసు. అయితే అవన్నీ లేబొరేటరీలో పెట్టబడ్డ 'స్పెసిమన్'లాగానో, తను నేర్చుకునేందుకుపయోగించే ఒక పరికరంలాగానో అతడికి తెలుసు. అయితే ఆ శవానికీ ఒక మనసు ఉండే ఉంటుందనీ, దానికీ భార్యా/భర్త, పిల్లలూ, తల్లీ తండ్రీ ఉంటారని ఏనాడూ అతనికి తోచలేదు. అస లా భావాలే రాలేదు అతడిలో. లేబొరేటరీలో డిసెక్ట్ చేయబడ్డ ఎన్నో జంతువు లుంటాయి - వానపాము నుండి కుందేలుదాకా. ఆ జంతు సమూహంలో మనిషీ ఒక జంతువే - హోమో సెపియన్స్. అంతే! కాని - తను డిసెక్ట్ చేసి, డిస్‌ప్లే చేసి చూపించి 'శభాష్' అనిపించుకుని, ఎక్కువ మార్కులు వేయించుకున్న శవానికీ తన వాళ్లంటూ ఉంటారని ఈనాడే తెలిసింది. ఆలోచనలతో నిశ్చేష్టుడయ్యాడు నరేష్.

పడిపోయిన ఆమె మరి లేవలేదు!

ఆమె పల్స్ చూసిన ఒక మెడికో అన్నాడు - "మన థియేటర్‌కి ఇంకో స్పెసిమన్ వచ్చింది" అని.

ఆమె స్పెసిమన్?

వెనుకగా వచ్చిన ముసలి బిచ్చగాడు గొణుగుతున్నాడు. అతడి కళ్లలో నీరు.

"అక్కడికి పోకే అని నెత్తీ నోరూ కొట్టుకుని చెప్పా! కాని వినలేదు."

తనలో తానే గొణుక్కుంటూ అన్నాడు పక్కతనితో - "వాడు దాని మొగుడే, బాబూ! పది రోజుల

క్రితం జబ్బు చేసి ధర్మాసువత్రిలో జేరాడు. అక్కడే చచ్చిపోయాడు. ఆడ్ని పూడ్చటాన్కి డబ్బు లేక శవాన్ని వదిలేసి వచ్చాం. ఎలా తెలిసిందో, ఏమో నాల్రోజుల క్రితం వా డిక్కడున్నా డని దాన్కి చెప్పా రెవరో! అప్పట్నుండి అడ్ని చూడాలని దాని కదే యావ. చివర కొచ్చింది, చూసింది - ఆడితోటే ఎల్లిపోయింది!" వంచలో కళ్లొత్తుకుంటూ అన్నా డు బిచ్చగాడు.

"ఏయ్! ముసలాడా! ఈమె నీ కేవవుద్ది?" గద్దించినట్లుగా అన్నా డో మెడికో.

ఉలిక్కివడ్డాడూముసిలాడు. 'ఆమె తన స్వంత మనవరా లని చెబితే శవాన్ని తీసుకుపొమ్మంటా రేమో'నని అతడికి భయం వేసింది.

"ఎవరో నాకు తెలీదు బాబూ! కాని... కాని ... ఆ బిడ్డ కూడా మనిషే!" ఆగకుండా వెళ్లిపోయాడు ముసలాడు.

ఆమె తన మనుమరాలని చెబితే శవాన్ని తీసుకుపొమ్మంటారేమో నని అతడి భయం; పూడ్చటానికీ డబ్బు ల్లే వతడిదగ్గర.

ఆలోచిస్తూ, ఉండిపోయాడు నరేష్.

కారణం ఏదో తెలియదు కాని, ఆ క్షణంలో అతడికి గుర్తుకొచ్చింది. అది 'జీనో'ది ... అతడి గుండెల్లో గుండె ఆమె!!

** ** **

"డాడీ!

"ఈ లేఖ చదివితే నీవు నవ్వుకుంటావేమో! నాలుగున్నర సంవత్సరాలు భారత దేశంలో ఉండ గానే నరేష్‌కి సెంటిమెంట్స్ వచ్చాయని!

"నేను సెంటిమెంట్స్ వల్లనో, మరో ఊహించని బంధం వలననో ఇలా రాయటంలేదు.

"నేను పుట్టుకతోటే అమెరికా పౌరుడిని, చాలా దేశాల ప్రజలు ఏ దేశం వెళ్లాలని కలలు కంటారో - ఆ దేశంలోనే నేను పుట్టాను.

"అసలు నే నెందుకు భారతదేశం వచ్చాను? చదువుకోసం. కాని ఈ వేళ ప్రజలే చదువుకోసం నా దేశాని కొస్తారే? మరి నే నెందుకు ఇక్కడికి వచ్చాను?

"నీవు చెబుతావు - నా కొడుక్కి కనీసం భారత దేశపు సంస్కృతి - అదే నీ మాతృదేశపు సంస్కృతి తెలుస్తుందని ఇక్కడకు పంపానని.

"కాని, నిజం నాకు తెలుసు. అమెరికాలో ఇదే చదువుకు నాలుగు రెట్లు డబ్బు ఎక్కువ ఖర్చవు తుందని.

"అమెరికాలో పదిమంది 'మెడికోస్'కి ఒక శవం డిసెక్షన్‌కి దొరికితే - ఇండియాలో మనిషికి రెండు శవాలు దొరుకుతాయని, దానివలన 'ఎక్స్ పర్టైస్' పెరుగుతుందని! అమెరికాలో ఒక అస్థి పంజరం చదువుకోసం కొనాలంటే ఎంత డబ్బు పెట్టినా దొరకటం కష్టం! కాని, అదే భారతదేశంలో గాని, సోమాలియాలోగాని మరేదేశంలోగాని చాలా చౌక. అందుకనే భారతదేశం నుండి, ఆఫ్రికా దేశాలనుండి అస్థిపంజరాలు ఎగుమతి, లేదా స్మగుల్ చేయబడతాయి. డమ్మీలపై కంటే నిజ మైన శవాలపై చేసే నా ప్రాక్టికల్స్ నన్ను మంచి సర్జన్ను చేస్తాయి. అందుకోసమే నేను భారతదేశా నికి పంపబడింది.




సైకిల్ తొక్కుతూ పడిపోయాడు కిషోర్.. ఆదారినే పోతున్న లారీ డ్రైవర్ కిషోర్‌ను లేవదీసి "సైకిల్ పడితే లేపలేవు సైకిల్ తొక్కడ మెందుకు."

"లారీ పడితే లేపలేవు. మరి నువ్వు లారీ నడపడం లేదూ?" ఎదురు ప్రశ్నించాడు కిషోర్.

కొట్రగడ్డ వెంకట్రావు
[పామర్రు]

"డాలర్ల కాశపడి ఇక్కడ 'మెడికల్ కాలేజీలో సీటు నాకు అమ్మారు. నేను డాక్టర్ని కావటానికి భారత ప్రభుత్వ సుమారుగా నాలుగు లక్షలు ఖర్చు చేసింది. అమెరికా గవర్నమెంటు ఏ ఖర్చూ లేకుండాఒక మంచి సర్జన్‌ని పొందగలుగుతోంది! ఇది దోపిడీ అని ఎవరనగలరు??

"ఈ దేశంలో విద్య కూడా అమ్ముతారు. అయితే అమ్మినవాళ్లు ఘోరంగా నష్టపోతే, కొనుక్కున్నవా ళ్లు తామిచ్చిన ధర కంటే ఎక్కువ లాభం పొందు తారు. 'నిజమైన' కమ్యూనిస్టు మాటల్లో చెప్పా లంటే - ఒక బూర్జువా దేశం, పెట్టుబడి లేకుండా, తను మామూలుగా ఇచ్చే జీతంతోనే ఒక డాక్టర్ని పొందుతోంది. ఇది టెక్నోక్రాట్‌లు, సైంటిస్టులు, డాక్టర్లకే పరిమితం! మిగతా వారు వారి కవసరంలే దు గనుక తీసుకోరు.

"అన్ని నదులూ సముద్రంలోనే కలిసినట్లు చాలా దేశాల మేధావులు అమెరికా చేరుతారు. 'నా' దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రపంచంలో అతి ధనవంతమైన దేశం పౌరుడిగా ప్రపంచానికే పోలీస్ లా వ్యవహరించే ఒక దేశపు గడ్డపై పుట్టినవానిగా - దానికి నేను గర్విస్తాను.

"కాని, నీవు?

"నీ మాతృదేశం వదలి నా దేశం వచ్చావు. నీ దేశపు ఖర్చుతో నీవు చదువుకున్నావు. నీ దేశం ఇచ్చిన విజ్ఞానాన్ని 'నా' దేశంలో అమ్ముకున్నావు. డబ్బు సంపాదించావు. కాని నీ దేశం కోసం నీ వేం చేశావు?

"నేను నా దేశం గురించి గర్వంగా చెప్పుకోగల ను. కాని, నీవు నీ దేశం గురించి ఏం చెబుతావు? శుష్క ఉపన్యాసాలు తప్ప?

"మదర్‌లాండ్‌కి ఫాదర్‌లాండ్‌కి ఉన్న తేడా నీవు చెప్పలేవు. కాని నేను చెప్పగలను.


"నీవు నీ మేధా సంపత్తిని భారతదేశం ఆద రించలేదు గనుక, అవకాశాలు లేవు గనుక 'నా' దేశం వచ్చావు. ఇక తిరిగి వెళ్లవు. వెళ్లవలసిన అవసరమూ లేదు. నా తాతయ్యా - అదే నీ నాన్న నీవు పంపిన డబ్బుతో 'పల్లె' విడిచి 'పట్నం' వచ్చాడు. 'తిరిగి పల్లెకు వెళ్లమ'ని అడిగాను. ఆయన ఇష్టపడలేదు. పల్లెకూ, పట్నానికీ ఉండే కొద్దిపాటి తేడాకే మీ నాన్న తన స్వగ్రామం మరచిపో యాడు. పల్లెకు పోడు. మరి? అంతకంటే ఎక్కువ లాభా లున్న నిన్ను లేదా నన్ను తన దేశం రమ్మనటంలో తాతయ్య ఉద్దేశ్య మేమిటి?

"కాని చదువు అంతగా లేని తాతయ్యను, నిన్ను ఎలా పోల్చను? కష్టమే మరి!

"ఆశ్చర్యకర విషయం చెప్పనా? ఈ దేశంలో అంతా - 'అమెరికాలో యువత చెడిపోతోంది' అనుకుంటారు. 'ఇక్కడ ఎంతో గొప్ప సంస్కృతి ఉంది' అంటారు.

కానీ ఇక్కడా సెన్సారున్నా బూతు సినిమాలు వస్తాయి. బూతు పుస్తకాలు దొరుకుతాయి. పల్లెటూ ళ్లలో కూడా 'డ్రగ్స్' దొరుకుతాయి. ఇక సారాయి ఊరూరా ప్రభుత్వమే అమ్మిస్తుంది. స్త్రీ దేవత అంటారు. 'సతి' పేరుతోనో, కట్నం కోసమో కిరస నాయిలు పోసి తగలబెడతారు. వ్యభిచారం ఊరూరా ఉంది. కాని అమెరికాలో యువత చెడిపో తున్నా రంటా రంతా!

"నీవు నీ దేశానికి ఏమీ చేయలేకపోయినా, ఒక గొప్ప దేశపు బిడ్డగా నేను భారత దేశానికి సాయప డదామనుకుంటున్నాను. 'సెంటిమెంట్స్' అని కొ ట్టిపారేయకు.



"డబ్బు అమెరికాలోకంటే ఎక్కువే సంపాదించగలను. దానికి నీ నుండి పెట్టుబడిగా ఏమీ ఆశించను. ఎందుకంటే నేను నీలా భారతదేశపు బిడ్డను కాను ప్రతిదానికీ, చదువుకీ, వ్యాపారానికీ తల్లిదండ్రులపై ఆధారపడటానికి!

"నే నేం చేయబోతున్నానో తెలుసా?

"ఒక ఐదు నక్షత్రాల హాస్పటల్ కట్టిస్తాను. అమెరికాలో మనుషుల మీద ప్రయోగించకూడని మందులన్నీ ఇక్కడ పేషెంట్స్‌పై ప్రయోగించి చూస్తాను. ఆ రిసెర్చి ద్వారా ఎన్నో డిగ్రీలు ఇంకా సంపాదించగలను. అమెరికాలో 'బాన్' చేసిన మందులు ఇంకా ఇక్కడ వాడుకలో ఉన్నాయి.

"ఇక్కడ మందులు 'అవసరాన్ని'బట్టి తయారుచేయరు. 'సేల్స్'నిబట్టి తయారుచేస్తారు. అందుకనే మందులు తయారుచేసే కంపెనీ కూడా పెడతాను. డబ్బెక్కడిది అని అడక్కు!

"వంద రూపాయల పెట్టుబడితో ఒకప్పుడు ఒక చిన్న కార్లు తయారుచేసే కంపెనీ ఈ దేశంలో పెట్టారు!

"కంపెనీ లేకుండా, కనీసం స్థలం లేకుండా ఇక్కడ 'షేర్లు ఇష్యూ' చేయవచ్చు. ప్రమోటర్స్ కోటాలోని షేర్లు ప్రీమియంతో అమ్ముకుని నా వాటా సంపాదించగలను. ఫైవ్‌స్టార్ హాస్పటల్ ద్వారా కనీసం డబ్బున్నవారికి 'ఖరీదైన అమెరికా వైద్యం' అందించగలను. వ్యాపారాత్మక మందులు, టానిక్కులు ఎక్కువ ఉత్పత్తి చేసి, డాక్టర్లకు 'పర్సెంటేజి'లిచ్చి ఎక్కువ డబ్బు గడిస్తాను.

"ఈ గడ్డపై వైద్యమూ వ్యాపారమే మరి!

"నీవు నీది గాని దేశంలో 'సెకండ్ సిటిజన్'గా బతుకుతున్నావు. కాని నేనో ఒక ధనవంతమైన దేశాన్నుంచి, ఒక అభివృద్ధి చెందుతున్న దేశానికొచ్చి 'సేవ' చేయబోతున్నాను. ఎంత పేరు? ఎంత గౌరవం!!

"పెద్ద చెరువులో చిన్న చేపలా ఉండేకంటే చిన్న చెరువులో పెద్ద చేపలా ఉండటమే నా కిష్టం.

"అందుకే నే నీ బీద దేశంలో ఉండదల్చుకున్నాను. అన్ని నదులూ సముద్రంలో కలిసి తమ వ్యక్తిత్వాన్ని పోగొట్టుకున్నట్లే - అన్ని దేశాల మేధావులూ అమెరికా చేరి 'నా' దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. నేను ఓ చెరువులా ఈ బీద దేశానికి ఉపయోగపడతాను.



**ప్రైం సేవ్!**

వెంకటేశ్వర్లు బ్యాంక్ లాకర్ అద్దెకు తీసుకొని అందులో గడియారం మాత్రం పెట్టి తాళం వేస్తుంటే బ్యాంక్ మేనేజర్ అడిగాడు.

"గడియారం లాకర్‌లో పెడుతున్నారేమిటి?"

ప్రైం సేవ్ చేద్దామని - అని చెప్పాడు ఎప్పుడూ బిజీగా ఉండే వెంకటేశ్వర్లు.

రమణి,[సికింద్రాబాద్]

"డాడీ!

"నీవు నీ మేధను పరదేశంలో అమ్మేస్తే, నేను నా మేధను కనీసం నా తాతగారి దేశానికి అమ్ముతున్నాను. బొడ్డుతాడు కోయగానే బిడ్డకు - తల్లికీ భౌతిక సంబంధం తెగిపోతుంది. కాని ఆ తల్లీ బిడ్డల మానసిక బంధం చెక్కు చెదరదు. అదే అమెరికాకీ - భారతదేశానికీ గల తేడా!

"కేవలం చదువు కోసం వచ్చిన నన్ను బహుశా ఆ బంధమే నన్ను కట్టేస్తోందేమో! ఇది 'సెంటిమెంట్' కాదు, డాడీ! నేను చాలా ప్రాక్టికల్ మనిషినని, అలానే ఆలోచిస్తాననీ నీకు తెలును.

"అమెరికాలో ఉండగా నేనూ 'జీన్' ప్రేమించుకున్నామని, పెళ్లి కూడా చేసుకోదలుచుకున్నామని నీకు తెలును. కాని నేను వచ్చేశాక 'జీన్' ఎవర్నో పెళ్లి చేసుకుంది. ఆరు నెలల క్రితం అతడు రోడ్డు ప్రమాదంలో మరణించాడట. 'నేను అమెరికా రాగానే పెళ్లి చేసుకుందాం' అని జీన్ నాకు రాసింది.

"ఈ రోజు మెడికల్ ఎగ్జిబిషన్‌లో జరిగిన ఓ సంఘటన నన్ను ఆలోచింపచేసింది. ఒక భార్యభర్తల మధ్య ఉండే బంధం ఏమిటో నాకు తెలియచెప్పింది. 'ఒకరికోసమే మరొకరు - ఒకరున్నదే మరొకరి కోసం'లాంటి కొత్త అర్థాలు తెలిశాయి. దీనికి బొడ్డు తాడు అవసరం లేదు. 'జీన్'కి అలాంటిది తెలుసా?

"అదే నే నీ దేశంలో నేర్చుకున్నది. మనిషికి మనిషికీ ఉండే బంధం ఈ నాడిక్కడ సజీవంగా ఉంది. అమెరికాలో లేదు. దానినే సంస్కృతి అంటారేమో! అది నాకు నచ్చింది.

"ఈతరం వరకు అమెరికాలో భారత సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు. బహుశా వచ్చే తరంలో అవి ఉండక పోవచ్చు. ఎందుకంటే యూదుల్లా, జపనీయుల్లా వేరుగా ఉండరు భారతదేశస్థులు. రోమ్‌లో రోమన్ లాగానే బతుకుతారు!

"అమెరికాలో అమెరికన్‌లా బతికేకంటే, ఇండియాలో అమెరికన్‌గా బతికే నాకు నీకంటే ఎక్కువ కీర్తి ప్రతిష్ఠలు, డబ్బు వస్తాయి.

"భారతదేశానికీ, అమెరికా అంత ప్రజాస్వామ్యపు వయసొస్తే ఇక్కడా బాగానే ఉంటుంది మరి!

"ఉంటాను, డాడీ!

"నీ వేమంటావు?


"నీ
"నరేష్."

మనవడు తనకు చదివి పోస్టు చేయమని ఇచ్చిన ఉత్తరం చదివాక తాత మనసు ఉప్పొంగిపోయింది. కళ్లు చెమ్మగిల్లాయి.

ఉత్తరం పోస్టు చేయటానికి బయలుదేరుతూ తనలో తానే నవ్వుకున్నాడు తాత. 'ఈ పుడమి తల్లి, ఈ కర్మభూమి, ఈ నీరు, ఈ గాలి ... అటువంటివిరా!' తనలో తానే అనుకున్నాడు - 'నీకు సెంటిమెంట్స్ లేవనుకుంటున్నావు. కాని వ్యాపారంలో కూడా సెంటిమెంట్స్ ఇవ్వగల శక్తి ఈ నేలకుంది. ఖండాలు మారినా, బొడ్డుతాడులోని 'నా' తత్త్వం ఈ వేదభూమిలో ఉంది."

హుషారుగా అడుగులు వేస్తున్నాడాయన. ఆయనలో ఏదో కొత్త ఊతం, కొత్త మేధ కలసిన ఉత్సాహం కనిపిస్తోంది.

★




మల్లిపెల్లి శ్రీనివాస్.

